# దాహంతో ఉన్న కాకి

అది వేసవి కాలం, ఒకరోజు చాలా వేడిగా ఉన్నది, ఒక కాకికి బాగా దాహం వేసి నీటి కోసం చాలా సేపు వెతికింది.కానీ ఎక్కడ  నీరు దొరకలేదు. కాకి నీటి మీద ఆశ వదిలి అలిసిపోయింది.

అప్పుడే ఒక కుండని చూసింది, అందులో ఏమైనా నీరు ఉంటుందా! అని. కొంత నీరు మాత్రమే అందులో ఉన్నది.

ఆ కాకి తన తలను ఆ కుండలోకి వంచి నీటిని త్రాగాలని చూసింది, కానీ ఆ కుండ యొక్క పైభాగం చాలా చిన్నదిగా ఉంది. కాకి, ఆ కుండను అటు ఇటు కదిలించిన అది పెద్దగా ఉండటం వలన కదలలేదు.

కాకి చాలా సేపు ఆలోచించింది, వెంటనే దానికో ఉపాయం తట్టింది. అక్కడే ఉన్న గులకరాళ్లను తెచ్చి ఆ కుండలో వేయసాగింది.

గులకరాళ్లు వేయడం వలన అడుగున ఉన్న నీరు క్రమంగా పైకి వచ్చింది.కాకి ఆ నీటిని త్రాగి వెళ్ళిపోయింది.

ms badi.com

LIVEWORKSHEETS